W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

25-4-2025





## ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

ప్రతి కొనుగోలు కేంద్రం లో ప్యాడి క్లీనర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి

సీరియల్ నెంబర్ ప్రకారం రైతుల దగ్గర నుంచి పంట కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలి

06

## అర్ధరాత్రి అక్రమంగా పశువుల రవాణా

**అడ్డుకున్న వారిపై కత్తులు, కర్రలతో దాడి**

బూర్గంపాడు మండలం బంజర గ్రామపంచాయతీ పరిధిలోని జింకల గూడెం గ్రామం నుండి అర్ధరాత్రి అక్రమంగా  సుమారు వంద పశువులను కబేళాలకు తరలిస్తున్నట్లు సమాచారం అందింది.



07

## వేసవి తాపాన్ని అరికట్టేందుకు తాటి ముంజెలు

**గ్రామాల్లో పెరిగిన డిమాండ్**

- ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో
- ఆసక్తి చూపుతున్న ప్రభుత్వ ఉద్యోగులు
- ప్రతిరోజు వేలల్లో అమ్మకాలు



04

# ఆదర్శంగా కులగణన

- జై బాపు.. జై భీంతో ఖమ్మం రణరంగం
- రాహుల్ పాదయాత్ర ఫలితమే రేవంత్ పాలన
- ప్రజల చేతుల్లోనే పథకాల నియంత్రణ
- పారదర్శక పాలనకు తుమ్మల హామీ


ఖమ్మం

మహా

తెలంగాణ రాష్ట్ర రాజకీయ చరిత్రలో కాంగ్రెసు పార్టీకి మరోసారి ప్రజల మద్దతు పెరుగుతోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో స్పష్టం చేశారు. గురువారం ఖమ్మం క్యాంప్ కార్యాలయంలో నియోజక వర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ "జై బాపు, జై భీం, జై సంవిధాన్" నినాదంతో జరుగుతున్న కార్యక్రమాల్లో భాగంగా, రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించడంలో కాంగ్రెసు ప్రభుత్వం ముందుందని వ్యాఖ్యానించారు.

### రైతుల సాగుకు సీతమ్మ ప్రాజెక్ట్

సీతమ్మ సాగునీటి ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ రావడాన్ని తుమ్మల కీలకంగా పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా 7 లక్షల ఎకరాల పంట భూములకు సాగునీటి యోగ్యత కలుగుతుందని వివరించారు. ఇది ఖమ్మం జిల్లా వ్యవసాయ రంగానికి వరంలా నిలుస్తుందని పేర్కొన్నారు.



05

## రైతు ఆర్థికంగా బలపడితేనే ప్రభుత్వం అభివృద్ధి పథంలో సాగుతుంది



**కామేపల్లి ఏప్రిల్ 24 - మహా:** తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఆర్థికంగా బలపడితేనే ప్రభుత్వ అభివృద్ధి ముందుకు సాగుతుందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ డైరెక్టర్ రాం రెడ్డి గోపాల్ రెడ్డి ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు గురువారం మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు,అనంతరం వారు సమావేశంలో మాట్లాడుతూ రైతులు సమాజ అభివృద్ధికి వెన్నుపూసలా ఉంటారని అన్నారు గ్రామాలలో వరి ధాన్యం పండించి గిట్టుబాటు ధర లేకపోతే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గిట్టుబాటు ధర కల్పించి ధాన్యంకు 500 బోనస్ కూడా చెల్లింపు చేయడం జరిగిందని తెలిపారు, ఇందిరమ్మ రాజ్యంలో రైతు సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పనిచేస్తుందని అన్నారు, రైతులకు రుణమాఫీ చేయడం భూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా రైతుల అభివృద్ధిలో ముందు దూసుకెళ్తుందని తెలిపారు, దళారీ వ్యవస్థకు అడ్డుకట్ట వేసి రైతులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పంటలకు ధర కల్పించడంలో విజయవంతంగా ప్రయాణం చేస్తున్నమని తెలిపారు, రైతులు ధాన్యం లో శాతం పెంచేందుకు దృష్టి పెట్టాలని తెలిపారు కొనుగోలు కేంద్రాల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, ఎంపీడీవో రవీందర్, తహసిల్దార్ సుధాకర్, సొసైటీ కార్యదర్శి నాగయ్య, మండలం అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, రామ్ రెడ్డి జగన్నాథరెడ్డి,జిల్లా సొసైటీ డైరెక్టర్మేకల మల్లిబాబు యాదవ్, నల్లమోతు లక్ష్మయ్య, అజ్మీర రాందాస్ పాల్గొన్నారు

# మతం పేరుతో జరిగే దాడులను వ్యతిరేకించాలి

## బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవా



**చర్ల,మహా:** మతం పేరుతో జరిగే దాడులను దేశ ప్రజలు వ్యతిరేకించాలని బిఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు తడికల శివకుమార్ అన్నారు. చర్ల మండల కేంద్రంలోని బీఎస్పీ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు కొండా కౌశిక్ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా చర్ల మండలం సత్యనారాయణపురం గ్రామానికి చెందిన పర్శిక త్రిమూర్తులును పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. త్రిమూర్తులు బహుజన సమాజ్ పార్టీలోకి రావడం ఎంతో సంతోషకరమని బహుజన ఉద్యమంలో తన వంతు బాధ్యత తను నిర్వర్తిస్తాడని అన్నారు. పార్టీ అతనికి నిరంతరం అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం పర్యాటక ప్రాంతమైన జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాద ముష్కరులు విచక్షణా రహితంగా కాల్పులు జరిపి 28 మంది అమాయక పౌరులు, పర్యాటకులను అతి క్రూరంగా చంపివేసారనీ మతంపేరుతో జరుగుతున్న ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దు అని కేవలం మాటలతో సరిపెట్టకుండా అన్ని కోణాలనుంచి దర్యాప్తు చేసి దుండగులను పట్టుకోవాలని న్యాయ స్థానం ముందుంచి, కఠినంగా శిక్షించాలనీ డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని గాయ పడినటువంటి వారికి సరైన వైద్యం అందించాలని ఇది దేశ ప్రజానీకానికి వ్యతిరేకమైన చర్యగా ప్రజలు భావించాలని ఈ ఘటనపై అన్ని దేశాలు కూడా ఈ దుర్మార్గపు చర్యను వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండా చరణ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్, మండల ఉపాధ్యక్షులు చెన్నం మోహన్, మండల ప్రధాన కార్యదర్శి ఏకుల వెంకటేశ్వర్లు, పార్టీ మండల నాయకులు అయినవోలు శ్రీను పాల్గొన్నారు.

## ఉగ్రవాద దాడికి బార్ అసోసియేషన్ నిరసన

**దమ్మపేట ,ఏప్రిల్24 మహా:** పహల్గావ్ ఉగ్రవాద దాడికి నిరసనగా దమ్మపేట బార్ అసోసియేషన్ ఆద్వర్యంలో నల్ల బ్యాడ్జ్ లు ధరించి నిరసన చేపట్టారు. దమ్మపేట లోని ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో విధులను బహిష్కరణ చేశారు. దాడికి పాల్పడిన. వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు మారం సతీష్ కుమార్ ,బార్ సభ్యులు ,ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.న్ రాంబాబు, ఎంపీడీవో రవీందర్, తహసిల్దార్ సుధాకర్, సొసైటీ కార్యదర్శి నాగయ్య, మండలం అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, రామ్ రెడ్డి జగన్నాథరెడ్డి,జిల్లా సొసైటీ డైరెక్టర్మేకల మల్లిబాబు యాదవ్, నల్లమోతు లక్ష్మయ్య, అజ్మీర రాందాస్, భాగం రంగారావు, దీవెన రంగయ్య,తదితరులు పాల్గొన్నారు



## పల్లెల అభివృద్ధి పంచాయతీరాజ్ చట్టంతో సాధ్యం

**కామేపల్లి ఏప్రిల్ 24 - మహా:** దేశంలో పల్లెలు అభివృద్ధికి నమూనా పంచాయతీరాజ్ చట్టం ద్వారానే సాధ్యమవుతుందని కామేపల్లి పంచాయతీ కార్యదర్శి నరసింహ అన్నారు గురువారం పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కామేపల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో 73 సవరణ చట్టం ద్వారా నాడు ప్రధానమంత్రి పీవీ నరసింహారావు ఆధ్వర్యంలో చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు, గ్రామాలు అభివృద్ధి పథంలోకి నడవని రోజుల్లో గ్రామ వ్యవస్థని పటిష్టంగా ప్రణాళికతో అభివృద్ధి పరచాలని లక్ష్యంతో పంచాయతీరాజ్ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు, గ్రామాలు కంట తడి పెడితే కంట నీటిని తుడిచే వ్యవస్థ పంచాయతీ రాజ్ వ్యవస్థ అని తెలిపారు, దేశ అభివృద్ధికి సంకేతం మూలం గ్రామాలలో నాణ్యతప్రమాణమైన జీవనం గడుపుటకు ప్రజలకు సర్వ సౌకర్యాలు కల్పించేందుకు ఈ చట్టం అభివృద్ధికి ఎంతో



తోడుగా ఉంటుందని కోరారు, నేడు గ్రామాలలో ప్రజలకు విద్యుత్ విద్య వైద్యం ఇతర అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారు అంటే కారణం పంచాయతీ రాజ్ చట్టం ద్వారానే ముందుకు సాగుతుందని కోరారు, ప్రజలు తమ సమస్యలను గ్రామసభల ద్వారా విన్నవించుకుని సమస్యలను పరిష్కరించే విధంగా ముందుకు సాగాలని సూచించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది,, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## పారదర్శకంగానే ఎంపిక



**దమ్మపేట,ఏప్రిల్24మహా:** ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా నే జరుగుతుందని ,ఎటువంటి అపోహలు వద్దని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవీంద్ర రెడ్డి గురువారం తెలిపారు. ప్రతి పంచాయతీ లో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ,స్థానికంగా ఉన్న కొందరి పెద్దల సహకారంతో ప్రాథమికంగా ఒక జాబితా ను తయారు చేసి మండల కార్యాలయానికి అందించారని తెలిపారు. మే 2వ తేదీనాటికి అర్హత కలిగిన ప్రతి వారికి ఇందిరమ్మ ఇండ్లను అందించేలా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది అన్నారు. ముఖ్యంగా ఇంటి నిర్మాణానికి అవసరమైన స్వంత ఇంటి స్థలం ఉండి , ఆ స్థలంలో ఏదో విధంగా నివాసం ఉండే. వారు అర్హులు అన్నారు. స్వంత స్థలం ఎటువంటి వివాదాల కు చెంది ఉండకూడదని , కనీసం 150 గజాల మేరకు ఇంటి స్థలం ఉండాలన్నారు.అప్పటి వరకు లబ్దిదారులు ఓపికతో ఉండాలని కోరారు. కార్యక్రమంలో యం.పి.వో రామారావు ,పంచాయతీ కార్యదర్శి సంజీవరెడ్డి ఉన్నారు.

## పులి కనకదుర్గయ్యకి నివాళులర్పించిన రాము



**తల్లాడ,ఏప్రిల్,,24 (మహా):** వైరా ప్రజాపక్షం రిపోర్టర్..పులి కృష్ణార్జున రావు..తండ్రి పులి కనకదుర్గయ్య ఖమ్మం ఆరోగ్య ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.. తల్లాడ మండలం రామచంద్రపురంలో.. పార్థివ దేహాన్ని జిల్లా యువజన నాయకులు రాయల రాము సందర్శించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నరసింహారావు, నాగరాజు తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## ఎస్సీ ఎస్టీ కులాల సమాన అభివృద్ధికై తహసిల్దార్ కు వినతి పత్రం



**టేకులపల్లి ఏప్రిల్ 24 (మహా) :** టేకులపల్లి మండల తాసిల్దార్ కార్యాలయంలో షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కార్యాలయం ఆవరణ లో ధర్నా చేపట్టి టేకులపల్లి మండల తహసిల్దార్ నాగభవానికి వినతి పత్రం అందజేశారు.వెనుకబడ్డ ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధిలో వెనకబడ్డ ఎస్సీ కులాలను కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం ఎస్టీలతో సమానంగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమానికి షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ఏజెన్సీ ప్రాంతం పేరుతో ఎస్సి కులాలను హక్కులకు దూరం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కట్టుకున్న ఇంటిపైన తరతరాల సాగు భూములపైన ఎటువంటి హక్కులు అధికారాలు లేకుండా ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలను అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. 2019 స్థానిక ఎన్నికల్లో ఎస్సీ,బిసి కులాల స్థానిక రిజర్వేషన్లు తొలగించి రాజకీయ ప్రాతినిధ్యం లేకుండా తీరని అన్యాయం జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఏజెన్సీ ప్రాంతం ఎస్సీ కులాలను అభివృద్ధికి దూరం చేయడానికి తీవ్రంగా ఖండించారు.కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం హక్కులు కల్పించి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు ఎనగంటి అర్జున్ రావు,అరుణోదయ జిల్లా కళాకారుడు మెంతెన కొండల్ రావు,రాసమల్ల నరసయ్య, సుందర్ పాల్,దేవరాజు,ఎనగంటి శ్రీనివాస్,కండే రాములు, కుంపటి బెంజరావ్,సరికొండ స్వామి, కత్తుల వెంకన్న,కనకం శ్రీనివాస్ కుమ్మరి రవి పాల్గొన్నారు

# భూ సమస్యల సత్వర పరిష్కారానికి భూ భారతి చట్టం

**చింతకాని, ఏప్రిల్ 24(మహా):** రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూభారతి చట్టమని జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ అన్నారు. గురువారం జిల్లా రెవెన్యూ అధికారిణి, చింతకాని మండలం నాగులవంచ లోని వివిసి కళ్యాణ మండపంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం)-2025 పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణి మాట్లాడుతూ, ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూములపై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా దొరుకుతుందని, జూన్ 2 నుండి ఆన్లైన్లో భూభారతి చట్టం పోర్టల్ పనిచేస్తుందన్నారు.




## రక్తదానం ప్రాణదానంతో సమానం

### భద్రచాలం ఏఎస్పీ విక్రాంత్ సింగ్



**మహా భద్రాచలం:** రక్తదానం ప్రాణదానంతో సమానమని, రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని భద్రాచలం ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం భద్రాచలంలో ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తనిధి కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒకరు రక్తదానం చేస్తే ముగ్గురు ప్రాణాలను కాపాడవచ్చని, ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా సికిల్ సెల్ ఎనిమియా వ్యాధితో బాధపడుతున్న 357వ సారి రక్తం ఎక్కించుకుంటున్న టి. సంపత్, 285వ సారి రక్తం ఎక్కించుకుంటున్న జి. ఇందు, 369వ సారి రక్తం ఎక్కించుకుంటున్న ఎన్.శివ కుమారి, 272వ సారి రక్తం ఎక్కించుకుంటున్న క్రాంతి కిరణ్ లకు ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ తరపున బట్టలు మరియు పోషకాహారం అందించినారు. అనంతరం ఐఆర్సిఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావు మాట్లాడుతూ ఏజన్సీ ప్రాంతంలో సికిల్సెల్ ఎనిమియా, తలసేమియా వ్యాధి ఎక్కువగా ఉన్నదని,. 20 రోజులకు ఒకసారి రక్తం ఎక్కించాల్సిన ఆవశ్యకత కొంత మందికి ఉందని, తెలుపుతూ రక్తదాన శిబిరాలను రెగ్యులర్గా నిర్వహించేందుకు సహకారం అందించాలని కోరగా భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ సింగ్ సుముఖత వ్యక్తం చేశారు

### రిపోర్టర్ రాజేష్‌ను పరామర్శించిన

## జర్నలిస్ట్ కమిటీ



**కూసుమంచి, ఏప్రిల్ 24, మహా:** కూసుమంచి మండలంలోని జర్నలిస్ట్ గా పని చేస్తున్న బోడియతండాకు చెందిన భూక్యా రాజేష్ ను కూసుమంచి మండలం జర్నలిస్ట్ కమిటీ బాధ్యులు గురువారం పరామర్శించారు. రాజేష్ ఇటీవలే కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఖమ్మం రూరల్ మండలం అరేకోడుతండాలో విశ్రాంతి తీసుకుంటున్న రాజేష్ ను కూసుమంచి మండలం జర్నలిస్ట్ కమిటీ అధ్యక్షుడు పెండ్ర అంజయ్య, కొండా శ్రీనివాస్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచర్ల పవన్ రెడ్డి ఇంటికి వెళ్ళి పరామర్శించారు. రోడ్డు ప్రమాదం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయనకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం వారు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీడియా మిత్రులకు కచ్చితంగా అండగా ఉంటామని హామీనిచ్చారు. ఆర్థిక సహాయం అందించిన మిత్రులకు రాజేష్ , వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

మహా పత్రిక
ANN తెలుగు

# వేసవి తాపాన్ని అరికట్టేందుకు తాటి ముంజెలు

**దమ్మపేట ,ఏప్రిల్24 మహా :** వేసవి తాపాన్ని తగ్గించుకునేందుకు , వేడినుండి శరీర ఉష్ణోగ్రత ను కాపాడుకునేందుకు వేసవిలో అనేక రకాల చిట్కాలను ఆచరిస్తుంటారు.వాటిలో ముఖ్యంగా చల్లని పానియాలు సేవించడం , ఇంట్లో నే ఏసి నిర్మాణ ఏర్పాట్లు చేసుకోవడం , బయటకు వస్తే జ్యూస్ లు , కొబ్బరి బొండాలు ,మజ్జిగ సేవించడం లాంటి ఎన్నో ఆరోగ్య జాగ్రత్తలు పాటిస్తుండటం గమనిస్తుంటాం.వీటితో పాటుగా ప్రకృతి అందించిన మరొక పదార్థం గురించి ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

## భగభగ మండే భానుడు

భగభగ మండే భానుడు ఆగ్రహానికి ఎంతటివారైనా వెను తిరగాల్సిందే.రోడ్డు పైకి వివిధ నిత్యవసర పనుల కోసం వచ్చేవారు తప్పనిసరిగా తెల్లని దుస్తులు ధరించి , చలపై తెల్లని టోపీ ని వాడాల్సిందే. ఇప్పటికే ఎండ తీవ్రత 45డిగ్రీల నుండి పై గా కనిపిస్తుంది. గొడుగు లు సహాయం కూడా పొందవచ్చు. ఈ క్రమంలోనే రహదారుల వెంట అమ్మకానికి కనిపించే చల్లని పదార్థాలు సేవించడం సహజం.

## తాటి ముంజెల ప్రత్యేకం

వేసవిలో తాటి కల్లును చల్లదనం కోసం కొందరు వాడుతుంటారు .కల్లు అనేది మత్తును ఇస్తుంది కాబట్టి ,తాటి చెట్టు నుండి వచ్చే తాటి ముంజెలను సేవిస్తుంటారు.ఒక ప్పుడు ఇవి పల్లె ల్లో మాత్రమే కనిపించేవి. ఆధునిక ప్రపంచంలో ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్న ఎందరో తాటి ముంజెలపై కన్నేశారు. దీంతో వాటికి ఆధరణ పెరగడంతో పాటుగా వాటి వలన ఆదాయం కూడా పలువురు పొందుతూ జీవనొపాది కొనసాగిస్తున్నారు.

## తాటి ముంజెలతో ప్రయోజనాలు :

తాటి ముంజెల వలన ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి .ఔషదగుణాలు కలిగిన తాటి లో విటమిన్ లు ,హైడ్రేషన్ ,యాంటీ ఆక్సిడెంట్ లు ఇలా ఎన్నో ప్రయోజనాలు కలిగి ఉన్నాయి.

## వేసవిలో త్రాగు పదార్థం

శరీరాన్ని చల్లగా ఉంచుతూ ,వేడిమి నుండి రక్షణ కలిగిస్తాయి. తాటి ముంజెలలో నీటి శాతం అధికంగా కలిగిఉంటుంది. విటమిన్ లు ఏ.బి.సి. కలిగి ఉన్నాయి. జీర్ణ వ్యవస్థకు మేలు చేస్తాయి.అజీర్ణం ,దాహాన్ని నివారిస్తుంది.

## ఔషద విలువలు కలిగి ఉన్నాయి

శరీరంలో ఉష్ణ శాతాన్ని అరికడుతుంది. చర్మ సంబంధిత సమస్యలు నివారణ కోసం ఎక్కువగా ఉపయోగిస్తారు. కొన్ని ప్రాంతాల్లో తాటి ముంజెలతో పాయసం ,స్వీట్స్ ,శీతల పానీయాలలో ఉపయోగిస్తారు. శరీరానికి చల్లదనం అందించే వీటిలో తీపి రుచిని కలిగి ఉంటుంది.వేసవిలో ఎక్కువగా చట పట్టే సందర్భంలో శరీరానికి అతి తక్కువ యంలో తేమను అందిస్తుంది. నీరసం రాకుండా ,డీ హైడ్రేషన్ నివారణకు చాలా బాగా సహాయపడతాయి.

## గర్భిణీ స్త్రీలకు మేలు

వీటిలో లభించే సహజసిద్ధమైన పోషకాలు గర్భిణీ స్త్రీలకు శరీరాన్ని చల్లగా ఉంచడంలో,జీర్ణక్రియ మెరుగు పరచడంలో కీలకమైన ఔషదంగా ఉపయోగ పడుతుంది.చర్మ సౌందర్యాన్ని పెంపొందించేందుకు తాటి ముంజెల గుజ్జును చర్మంపై అప్లై చేస్తే చర్మం నిగనిగ లాడుతుంది. ఉబ్బసం ,తాపం వంటి వాటి ద్వారా వచ్చే చర్మ అలర్జీలు తగ్గుతాయని నిపుణులు తెలుపుతున్నారు. చిన్నపిల్లలకు పాలు వదిలిన తర్వాత మెల్లగా తాటి ముంజెల నీటిని పట్టించవచ్చు.వీపటిలో ఉండే సహజ శక్తివంతమైన పోషకాలు ఆరోగ్యానికి సహకరిస్తాయి.దీని వలన జీర్ణవ్యవస్థ మెరుగు పడుతుంది.

## జలుబు ,ఉబ్బసం తగ్గించడంలో

తాటిముంజెలను చరంపై పెట్టుకుంటే చర్మం మండుట ,ఉబ్బసం తగ్గుతుంది. శరీరానికి చల్లదనం కల్పించడం ద్వారా జలుబు కారణంగా వచ్చే జల నాళాల మంటను నివారిస్తుంది.

## యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్ నివారణ

తరచుగా మలబద్ధకంతో పాటుగా ,మ ల మూత్ర నాళాల ఇన్ఫెక్షన్ లు (యు.టి.ఐ) ఉన్న వారికి తాటి ముంజెలతో మేలు జరుగుతుంది. మూత్రం ద్వారా శరీరంలోని టాక్సిన్ లు బయటకు వెళ్ళేందుకు సహకరిస్తాయి. సహజంగా ఉండే చక్కెర వలన తక్కువ సమయంలో శక్తిని అందిస్తుంది.





## యాంటి ఆక్సిడెంట్ లు విపరీతం

ఫ్రీ రాడికల్స్ కారణంగా జరిగే శరీర కణాల నష్టాన్ని తగ్గించడంలో సహాయపడే యాంటి ఆక్సిడెంట్ల ఉత్పత్తి తాటి ముంజెలలో పుష్కలంగా ఉంటుంది. ఇది పెరుగుతున్న వయస్సులో కూడిన సమస్యలను నివారిస్తుంది.

## లివర్ ఆరోగ్యానికి దోహదం

లివర్ ఆరోగ్యానికి అవసరమైన లివర్ డిటాక్స్ లో సహాయపడే గుణాలు ముంజెలలో ఉన్నాయి. సహజ శక్తిని ఇచ్చే పదార్థం కావడంతో శరీరంలో లివర్ పనితీరును మెరుగు పరుస్తుంది.

## తాటి ముంజెలతో నష్టాలు కూడా ఉన్నాయి

ఏదైనా అతిగా చేస్తే నష్టాలు ఉండటం సహజం గా గమనిస్తాం. ఐతే వీటివలన ఎక్కువగా నష్టాలు లేనప్పటికీ వాటి గురించి కూడా తెలపాల్సిన బాధ్యత ఉంది. అధికంగా తీసుకోవడం వలన జీర్ణ సంబంధిత సమస్యలు , ఉధరంలో గిడుగు ,తేలికపాటి నొప్పి ,లేదా విరోచనాల వంటి నష్టాలు కలిగే అవకాశం ఉంది. చల్లదనం కలిగించే ఔషద పదార్థం కాబట్టి ముఖ్యంగా చిన్నపిల్లలు లేదా వ్యాధినిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు ఎక్కువగా తింటే జలుబు ,దగ్గు వచ్చే అవకాశం ఉంది.

### తాజాగా లేకపోతే...

**తాటి ముంజెలు తాజాగా లేకపోతే కడుపు నొప్పి ,వాంతులు ,ఫుడ్ పాయిజనింగ్ వంటి నష్టాలు ఉంటాయి. ఇదే కాదు ఏ ఆహారపదార్థాన్ని తీసుకున్నా ఆవి తాజాగా లేనప్పడు అనేక అనారోగ్య సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉంది.**

### అలర్జీలు వచ్చే అవకాశం

కొందరికి వారి శరీరతత్వాన్నిబట్టి తిన్న వెంటనే చర్మంపై ఎర్రదనం ,వాపు ,లేదా సూదులు లా గుచ్చడం గమనించవచ్చు.

### గర్భిణీ స్త్రీలు జాగ్రత్తగా తీసుకోవాలి

గర్భిణీ స్త్రీలు ఎక్కువగా తినడం వలన జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంది.మితంగా ఆహారాన్ని తీసుకోవాలి. ఏది ఏమైనప్పటికీ ఆహారం విషయంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్య చిట్కాలు ఉపయోగిస్తూ ప్రత్యేకంగా వైద్యుల సలహాలు తీసుకోవడం ఉత్తమం.

## బ్రహ్మోత్సవాల ఆధాయం 2,69,09,390

**మహా భద్రాచలం:** భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో జరిగిన శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాల సమయంలో రు. 2,69,09,390 ఆధాయం లభించినట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు.కళ్యాణం సెక్టార్ టికెట్స్ ద్వారా రు. 1,32,83,000,పరోక్ష కళ్యాణం టికెట్స్ అమ్మకం వలన 3,45,000,పరోక్ష సేవ 1116 టికెట్స్ ద్వారా రు. 5,02,200,పోస్టల్ డిపార్ట్మెంట్ బుక్ చేసిన అంతరాలయ అర్చన తి టికెట్స్ ద్వారా రు. 8,78,150,పోస్టల్ తలంబ్రాలు బుకింగ్ ద్వారా రు.6,64,225,ఆర్ టి సి కార్గో తలంబ్రాలు బుకింగ్ ద్వారా రు. 41,09,200,టెంపుల్ వెబ్సైటు ద్వారా తలంబ్రాల అమ్మకం రు., 5,06,250,రామాలయం ప్రచార శాఖలో తలంబ్రాల సేల్స్ రు.13,87,050,చిన్న లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా రు. 49,07,775,మహా లడ్డు సేల్స్ ద్వారా రు. 2,89,000,పులిహోర అమ్మకం ద్వారా రు. 30,000,చక్రపొంగలి సేల్స్ 4,140,బెల్లం కేసరి అమ్మకం ద్వారా రు. 2,900 మొత్తం రు. 2,69,09,390 ఆధాయం లభించినట్లు పేర్కొన్నారు. కాగా గత ఏడాదితో పోల్చుకుంటే ఈ సంవత్సరం ఆదాయం భారీ గా పెరిగింది. 2024 బ్రహ్మోత్సవాలు ఆధాయం రు. 1,89,61,124.ఈ సంవత్సరం 2024 బ్రహ్మోత్సవాల కంటే సుమారు 80 లక్షలు ఆదాయం ఎక్కువగా వచ్చింది.

## పాడి రైతుల సంక్షేమమే విజయ డైరీ లక్ష్యం



**ఖమ్మం మహా:** పాడి రైతుల సంక్షేమమే విజయ డైరీ లక్ష్యమని,పాడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి,సహకార సమాఖ్య లిమిటెడ్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి స్పష్టం చేశారు.గురువారం ఖమ్మంలోని పొన్నెకల్ గ్రామంలో పాడి రైతుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ..విజయ డైరీ పాడి రైతుల అభివృద్ధి కోసం గేదె పాలు లీటరు కు ఐదు రూపాయలు అదనంగా పెంచిందన్నారు.త్వరలో తెలంగాణలోని అన్ని పట్టణాల్లో విజయ డైరీ పార్లర్ లు ఏర్పాటు చేస్తామని,తద్వారా నాణ్యమైన పాలు,పాల ఉత్పత్తులను ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు.పాడి రైతుల సంఘం రిజిస్ట్రేషన్ కోసం రైతులు చూపిస్తున్న చొరవను వారు అభినందించారు.పట్టణంలోని వి డీ ఓ కాలనీ లో విజయా డైరీ పార్లర్ ను కాంగ్రెస్ పార్టీ నేతలు తుమ్మల యుగంధర్,పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, దొబ్బల సౌజన్య, కార్పొరేటర్ సన్నపునేని నరేందర్ లతో కలిసి ప్రారంభించారు.అనంతరం ఖమ్మం డైరీ ప్లాంట్ లోని కంప్రెసర్,ప్యాకేజింగ్,కోల్డ్ రూమ్స్,బాయిలింగ్ ప్రదేశాలను పరిశీలించి, ఉద్యోగులతో మాట్లాడారు.తదుపరి ఉప సంచాలకుల కార్యాలయంలో పాడి రైతుల తో సమీక్ష నిర్వహించి వారి సలహాలు, సూచనలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,అధికారులు, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఏమోటెక్ కంపెనీలో మిస్డ్ కళాశాల విద్యార్థుల ఎంపిక



**సత్తుపల్లి మహా:** స్థానిక మదర్ తెరిసా అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న సి.ఎస్సి మరియు సి.ఎస్. ఎం బ్రాంచ్ లకు చెందిన ఏడుగురు విద్యార్థులు వరుసగా శీలం. శ్రీలేఖ, షేక్. సభ కౌసర్, దారా.నాగలక్ష్మి, మల్లాది. అఖిల, కానూరి. రమ్య, ఉప్పాల. రూపనాగ శ్రీ, షేక్. తస్లీమా. ఒక్కొక్కరు 4.5 లక్షల వార్షిక వేతనంతో పైతాన్ ఫుల్ స్టాక్ డెవలపర్గా ఏమోటెక్ పిటిఈ లిమిటెడ్ సింగపూర్ కంపెనీలో ఎంపికవటం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరి కృష్ణ తెలియజేయటం జరిగింది. ఈ సందర్భంలో ఉద్యోగ అవకాశాలు పొందిన విద్యార్థులు మాట్లాడుతూ, తమ కళాశాలలో క్రమశిక్షణతో కూడిన తరగత గది బోధనతో పాటు కమ్యూనికేషన్స్ స్కిల్స్, సాఫ్ట్స్కిల్స్ , అర్థమెటిక్, రీజనింగ్ అనే అంశాలను ప్రిన్సిపాల్ గారు ప్రత్యేక చొరవతో మాకు నేర్పించడం ద్వారా,ఈ విజయం సాధ్యమైనది అన్నారు. ఈ సందర్భంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని. హరి కృష్ణ గారు మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని క్రమశిక్షణతో కూడిన అభ్యసనం ద్వారా దానిని సాధించాలన్నారు. ఈ విజయాన్ని సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని. కృష్ణ , సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీ చలసాని. సాంబశివరావు , చైర్మన్ శ్రీ కంచర్ల.సత్యనారాయణ , అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ ఏ.బి. శ్రీనివాసరావు , ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ జాకీర్. హుస్సేన్ , ఐ. క్యు ఏ.సి.కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.వి. రామచంద్ర రావు . సిఎస్సి విభాగం అధిపతి శ్రీ పి. మారేశ్వరావు , ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ టి.రాఘవ రాజు . వివిధ విభాగాల అధిపతులు మరియు అధ్యాపకులు అభినందనలను తెలియజేశారు.

# రాష్ట్రానికి ఆదర్శంగా తెలంగాణ కులగణన

- జై బాపు జై భీం తో ఖమ్మం రణరంగం
- రాహుల్ పాదయాత్ర ఫలితమే రేవంత్ పాలన
- ప్రజల చేతుల్లోనే పథకాల నియంత్రణ
- పారదర్శక పాలనకు తుమ్మల హామీ





**ఖమ్మం, ఏప్రిల్ 24, మహా:** తెలంగాణ రాష్ట్ర రాజకీయ చరిత్రలో కాంగ్రెసు పార్టీకి మరోసారి ప్రజల మద్దతు పెరుగుతోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో స్పష్టం చేశారు. గురువారం ఖమ్మం క్యాంప్ కార్యాలయంలో నియోజక వర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ "జై బాపు, జై భీం, జై సంవిధాన్" నినాదంతో జరుగుతున్న కార్యక్రమాల్లో భాగంగా, రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించడంలో కాంగ్రెసు ప్రభుత్వం ముందుందని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ వైఫల్యాల్ని ఎత్తిచూపుతూ, రాహుల్ గాంధీ నాయకత్వంలోని పార్టీ దేశ రాజకీయాల్లో తిరిగి పునఃప్రవేశం చేస్తోందని, 4400 కి.మీ. పాదయాత్ర ద్వారా సామాన్య ప్రజల తో సంబంధం పెంచుకుందని వివరించారు.

### రాష్ట్రానికి ఆదర్శంగా తెలంగాణ కులగణన

"అంబేద్కర్ చెప్పినట్లుగా ప్రతి ఒక్కరికి సమాన హక్కులు రావాలంటే కులగణన తప్పదని," తుమ్మల పేర్కొన్నారు. తెలంగాణ దేశంలో మొట్టమొదటి సారిగా అధికారికంగా కులగణన చేపట్టిన రాష్ట్రంగా చరిత్ర సృష్టించిందని గుర్తు చేశారు. ఈ గణాంకాలతోనే వాస్తవిక సంక్షేమ విధానాలకు రూపకల్పన చేయాలన్నది రేవంత్ ప్రభుత్వ దృక్కోణమని వివరించారు. దేశానికి ఇది మార్గదర్శకంగా నిలుస్తుందని స్పష్టం చేశారు.

ఇది రాజ్యాంగ బాటలో సమానత్వాన్ని నిలబెట్టే చర్యగా చరిత్రలో నిలిచిపోతుంది" అన్నారు.

### రైతుల సాగుకు సీతమ్మ ప్రాజెక్ట్

సీతమ్మ సాగునీటి ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ రావడాన్ని తుమ్మల కీలకంగా పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా 7 లక్షల ఎకరాల పంట భూములకు సాగునీటి యోగ్యత కలుగుతుందని వివరించారు. ఇది ఖమ్మం జిల్లా వ్యవసాయ రంగానికి వరంలా నిలుస్తుందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ , కళ్యాణలక్ష్మి పథకాలు పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ నిధుల గురించి వివరించడంతోపాటు, "ఎన్ని పెళ్లిళ్లు జరిగితే అంతకు తగ్గకుండా కళ్యాణలక్ష్మి అందుతోంది. ఆసుపత్రులకు వెళ్లిన ప్రతి పేదరిక బాధితుడికి సీఎంఆర్ఎఫ్ అందుతోంది" అని చెప్పారు.

### సీఎం రేషన్కు ప్రజలే హక్కుదారులు.

"సీఎం ఇంట్లో తినే బియ్యమే ప్రజలకు అందుతోంది" అని ఆయన పేర్కొనడం ప్రజల ఆకర్షణకు దోహదపడింది. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న నాణ్యత బియ్యం పథకం ప్రజలలో విశ్వాసం పెంచుతోందని వివరించారు. కేంద్రమంత్రి స్థాయిలో ఉన్నవారి సహకారంతో రాహుల్ గాంధీ కుటుంబంపై దుష్ప్రచారం చేస్తున్నారని తుమ్మల తీవ్ర విమర్శలు చేశారు. "బీజేపీ కుట్రలతో కేసులు పెట్టి ప్రజాదరణ కలిగిన నాయకులను రాజకీయాల నుంచి తిప్పేయాలనుకుంటున్నారు" అని ఆరోపించారు. డివిజన్ అధ్యక్షులు, మండల అధ్యక్షుల పనితీరు పట్ల స్పష్టమైన దృక్పథాన్ని వ్యక్తం చేసిన తుమ్మల, "పనికి నోచుకోని నాయకత్వాన్ని తొలగించే హక్కు జిల్లా అధ్యక్షుడికే ఉంది" అని వెల్లడించడం గమనార్హం. ప్రజల్లోకి అభివృద్ధి పనులను తీసుకెళ్లే బాధ్యతను నేతలకు బోధించారు.

### జపాన్ నుంచి పెట్టుబడులు -రేవంత్ మోడల్ పాలన

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కఠినంగా ఉన్నా, వడ్డీ భారం పెరిగినా సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పెట్టుబడుల కోసం చేస్తున్న పోరాటాన్ని తుమ్మల ప్రశంసించారు. "రేవంత్ రెడ్డి జపాన్ పర్యటన ద్వారా 12,000 కోట్ల పెట్టుబడులను రప్పించగలిగారు. ఇది రాష్ట్ర ఆర్థికంగా పునరుజ్జీవనం పొందడానికి సహాయపడుతుంది," అని తెలిపారు

### జై బాపు, జై భీం.. ఒక భావోద్వేగ ఉద్యమం..

ఈ కార్యక్రమాన్ని కేవలం రాజకీయం అనే పరిమితితో కాక, న్యాయపరమైన మార్గదర్శకంగా తుమ్మల పేర్కొన్నారు. బాపూజీ నిజాయితీ, భీం రావు సమానత్వం, రాజ్యాంగ హక్కులను కేంద్రంగా పెట్టుకొని ప్రజల్లో చైతన్యం నింపడమే లక్ష్యమని వివరించారు. ఇది ఖమ్మం నుంచే ప్రారంభమైన ఉద్యమం కాక, రాష్ట్రం మొత్తం మీద విస్తరించబోతున్న ఒక ప్రజా చైతన్య ప్రకంపన అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో గిడ్డంగులు సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, మాజీ ఎం ఎల్ సి బాలసాని లక్ష్మీనారాయణ, మేయర్ పునుకల నీరజా, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్, మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతు రావు, మహిళా అధ్యక్షులు దొబ్బాల సౌజన్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ హిందువులకు వ్యతిరేకం

- మౌలీలు, ముల్లాల చెప్పుచేతల్లో నే కాంగ్రెస్ నడుస్తుంది...
- పంట దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలి
- జమ్ము కాశ్మీర్ దాడికి నిరసనగా శనివారం బంద్

**సత్తుపల్లి - మహా:** కాంగ్రెస్ పార్టీ హిందువులకు వ్యతిరేఖం అని, ఆ పార్టీ కేవలం మౌలీలు, ముల్లాల చెప్పుచేతల్లో నే నడుస్తుందనీ బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు అన్నారు.



గురువారం స్థానిక బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూ కాశ్మీర్ పర్యాటకంగా ఎంతో అభివృద్ధి చెందిందని, కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులతో సమగ్ర అభివృద్ధి చేయడంతో పాకిస్తాన్ కు కాశ్మీర్ పై కన్ను పడిందని, అందుకే పర్యాటకులను టార్గెట్ గా చేసుకుని ఉగ్రదాడికి పాల్పడిందన్నారు. మతం అడిగి మరీ మారణ హెూమం చేయడం దారుణమని, మరణించిన వారికి నివాళు లర్పించారు. గడచిన ఏడేళ్ల కాలంలో సుమారు 46,000 మంది పౌరులు పాకిస్తాన్ ఉగ్రవాదుల చేతిలో మరణించారని, పాకిస్తాన్ ఉగ్రవాదులను పరోక్షంగా పెంచి పోషిస్తుందని అన్నారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత ఎన్నో చలనచిత్రాలు అక్కడ నిర్మించారని, 76 సంవత్సరాల తర్వాత ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు అమలు చేయబడుతున్నాయని, 3700 మంది దళిత కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు లభించాయని ఆయన పేర్కొన్నారు. ఆర్థికంగా చితకపోయిన పాకిస్తాన్ ప్రపంచాన్ని తన వైపు తిప్పుకునే కుట్రలో భాగంగా ఈ దాడికి పాల్పడిందన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ సౌదీ పర్యటనలో ఉండగా అమెరికా ఉపాధ్యక్షుడు వాన్ భారత్ లో పర్యటిస్తున్న సందర్భాన్ని ఉగ్ర మూక అదునుగా భావించిందని అన్నారు. యావత్ భారతదేశం ముక్తకంఠంతో ఈ దాడిని ఖండిస్తుంటే ప్రొఫెసర్ కోదండరాం తో పాటు మరికొందరు నోట్లో ఫెవికాల్ పెట్టుకున్నారా అంటూ విమర్శించారు. అకాల వర్షం కారణంగా పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం అందించాలని, ప్రధానంగా ఖమ్మం జిల్లా రైతాంగం బాగా నష్ట పోయిందని, జిల్లా మంత్రులు బాధ్యత వహించాలన్నారు. ఉగ్రవాద దాడిని నిరసిస్తూ శనివారం సత్తుపల్లి పట్టణ బంద్కు పిలుపునిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర నాయకులు నంబూరు రామలింగేశ్వర రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మందనపు సుబ్బారావు,మేకల నాగేంద్ర, పాలకొల్లు శ్రీనివాస్, వీరం రాజు, మట్టా ప్రసాద్, మున్న మిశ్రా, పర్శ రాంబాబు, విజయ్, శివ, నరేష్ పాల్గొన్నారు.

## నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేసి

# రైస్ మిల్లులకు తరలించాలి



**తల్లాడ ఏప్రిల్- 24:మహా:** కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, తల్లాడ మండలంలో పర్యటించారు. కుర్నవల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం బైక్ పై ప్రయాణించి ఐకేపి ఆధ్వర్యంలో నడుస్తున్న కొనుగోలు కేంద్రాలలో నిర్వహిస్తున్న రిజిష్టర్లు, ధాన్యం తేమశాతం, గన్నీ బ్యాగుల లెక్కలను పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఏలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని, ప్రతి కొనుగోలు కేంద్రంలో బోర్డు ఏర్పాటు చేసి ఇప్పటి వరకు టార్పాలిన్ పట్టాలు, గన్నీ బ్యాగులు ఎన్ని ఉన్నాయో స్పష్టమైన వివరాలు ప్రదర్శించాలని అధికారులను ఆదేశించారు. నాణ్యమైన ధాన్యానికి కూడా కోతలు విధించాలని ప్రయత్నిస్తే, కొనుగోలులో సమస్యలు సృష్టించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం తేమ శాతం రెగ్యులర్ గా చెక్ చేయాలని, తాలు లేకుండా ప్యాడీ క్లీనర్ ద్వారా శుభ్రం చేయాలని , నాణ్యత ప్రమాణాలు రాగానే ధాన్యాన్ని కొనుగోలు చేసి సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం తరలింపు సమయంలో కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ సమస్యలు రాకుండా ముందస్తుగా ప్లానింగ్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు అలాట్ చేసిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం తరలించాలని సూచించారు. రవాణా సమస్య రాకుండా అవసరమైన లారీలు కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు . ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డేటా ఎంట్రీ చేయాలని అన్నారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, తల్లాడ మండల తహసీల్దార్ సురేశ్ కుమార్, రైతులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచిలో కోవత్తులతో ర్యాలీ

**కూసుమంచి, ఏప్రిల్ 24,మహా:** జమ్మూ కాశ్మీర్ పహాల్గామ్‌లో ఇటీవల జరిగిన ఉగ్రవాద దాడిలో అమాయక పర్యటకులు మృతి చెందిన ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ గురువారం నాడు కూసుమంచి శివాలయం ఆర్చి నుండి బస్టాండ్ సెంటర్ వరకు జాతీయ జెండాలు చేత పట్టుకొని భారత్ మాతాకీ జై అంటూ భారీగా క్యాండిల్ ర్యాలీ ని నిర్వహించారు. ఈ ర్యాలీలో ఉగ్రదాడిని ఖండిస్తూ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాడిలో మృతి చెందినవారికి శ్రద్ధాంజలి అర్పిస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఉగ్రదాడికి పాల్పడిన దుండగులకు కఠిన శిక్షలు విధించాలని కేంద్రాన్ని కోరారు. ఈ కార్యక్రమంలోగడ్డం వెంకటేశ్వర్లు, చెన్న మోహన్, పోశం నాగార్జున,చవడవరపు రమేష్,వీరవల్లి వెంకన్న, కాగేంద్రనాథ్, అర్వపల్లి వెంకటేశ్వర్లు, కోత్తురు కిషోర్,కూరపాటి నరేష్, భాస్కర్, ఆడప శివ, గడిపల్లి గంగాధర్,బారి సురేష్, శ్రీను, నాగేశ్వరావు అలాగే స్థానిక మహిళలు, యువత, ప్రజలు పెద్ద ఎత్తున ర్యాలీ కి మద్దతు తెలిపారు.





## కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యాన్ని తక్షణమే కొనాలి

**మణుగూరు,మహా:** రైతు ఆరబెట్టిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు డిమాండ్ చేశారు.దేశం కోసం రైతు భూమిని నమ్ముకొని కష్టపడి ధాన్యం పండిస్తే మధ్య దళారులు రైతు ధాన్యాన్ని ఏదో ఒక సాకుతో ఆరు లేదా ఎనిమిది కేజీలు ధాన్యాన్ని మధ్య దళారులు దోసుకుంటున్నారని కింటా కి ఎనిమిది కేజీలు తీసుకోవడం వల్ల రైతు పండించిన పంట చాలా నష్టపోతున్నాడని లేదనుకుంటే మిల్లులో మాకు అవసరం లేదని నచ్చిన కాడ వేసుకోమని చెప్పి దళారులు మిల్లర్లు భయపెడుతున్నారన్నారు. ఆరబెట్టిన బరకాలకు రేట్ల అద్దెల తోటి గిట్టుబాటు ధర లేక రోజులు తరబడి కాపలాలు కాస్తూ బిక్కు బిక్కుమంటూ రైతులు జీవిస్తున్నారని వర్షం వస్తే ఒక బాధ ఎండ వస్తే ఒక బాధగా రైతులు కల్లాల్లో ధాన్యాన్ని చూసి లబోదిబో అంటున్నారన్నారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కొడిశాల రాములు. నైనారపు నాగేశ్వరరావు. రైతులు సనప కొండ శ్రీనివాస్ రెడ్డి. ఎస్ వెంకట్రావు పాయల్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం

**బోనకల్, ఏప్రిల్ -24:మహా:** భూ వివాదాల పరిష్కారానికి నూతన ఆర్.ఓ.ఆర్. భూ భారతి చట్టం ఉపయోగపడుతుందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు అన్నారు. గురువారం బోనకల్ మండల కేంద్రంలోనీ ఎస్.ఆర్. ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన సదస్సులో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ 18 రాష్ట్రాల భూ చట్టాలు పరిశీలించి, ఎంతో మంది మేధావులు, రైతులు, అధికారుల సూచనలతో భూ భారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందని, భూ భారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ధరణి చట్టంతో అనేక సమస్యలు పరిష్కారం కాక రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, వీరి సమస్యలు పరిష్కారానికి భూ భారతి చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అంతకుముందు ఆర్డీఓ నరసింహారావు భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించి, వారి సందేహాలను నివృత్తి చేసారు.



# రైతు ఉసురు తీసిన అప్పులు



**కారేపల్లి, మహా:** పంటల కోసం పెట్టిన పెట్టుబడులు తీరే ఆశ లేక పోవటంతో చావే శరణ్యమని తలచిన రైతు పురుగుమందు త్రాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కారేపల్లి మండలం దుబ్బతండాలో చోటుచేసుకుంది. దుబ్బతండాకు చెందిన లావుడ్యా భద్రు(52) రెండు ఎకరాలలో మిర్చి, రెండు ఎకరాలలో పత్తి వేశాడు. చీడపీడలతో దిగుబడి తగ్గింది. ధరలతో దిగులు పడిన భద్రు పెట్టుబడులు తీరేదెట్ల అని మదన పడేవాడు. మూడేండ్లుగా ఏడాదికి ఏడాది ఇదే పరిస్థితి దాపురించింది. ఈక్రమంలో కారేపల్లిలోని ఓ షాపులో గుమస్తాగా చేరాడు. అయినా పంటలకు పెట్టిన పెట్టుబడులు తీరే మార్గ కనిపించక పోవటం తీవ్ర మదనలో చావే పరిష్కారం గా తలంచిన భద్రు తన మిర్చి తోట వద్దకు వెళ్లి గడ్డి మందును సేవించాడు. ఇంట్లో ఉన్న భార్యకు ఫోన్ చేసి తాను గడ్డి మందు తాగినానని, పిల్లలు జాగ్రత్త అని ఫోన్ పెట్టేశాడు. వెంటనే కుటుంబ సభ్యులు చేను వద్దకు వెళ్ళి భద్రును మోటర్ సైకిల్ ఇంటికి తీసుకవచ్చి వాహనంలో ఖమ్మం అసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ భద్రు మృతి చెందాడు. మృతునికి భార్య అచ్చమ్మ, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమారుడు ప్రశాంత్ పోలీసులకు పిర్యాదు చేయటంతో ఏఎస్సై నాగరాజకుమారి సంఘటన స్థలాన్ని సందర్శించి విచారణ చేశారు.

# ఉగ్రవాద మూకలపై వ్యతిరేక ఉద్యమం

## ఖమ్మంలో మహిళల కొవ్వొత్తుల నిరసన




**ఖమ్మం - మహా:** జమ్మూ కాశ్మీర్‌లో పర్యాటకులపై పాకిస్తాన్‌కు చెందిన ఉగ్రవాదులు నిర్వహించిన హత్యాకాండ దేశవ్యాప్తంగా తీవ్ర ఆవేదనను రేపింది. ఈ దుర్విదేఘటనపై ఖమ్మం మహిళలు ఉగ్రంగా స్పందిస్తూ శాంతియుత నిరసన చేపట్టారు. జెడ్పీ సెంటర్‌లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఎదుట కొవ్వొత్తులు చేతబట్టి ఘన నివాళులు అర్పించారు. బాధిత కుటుంబాల పట్ల మానవీయ భావాన్ని చాటుతూ, దేశ భద్రతపై మళ్ళీ చర్చ మొదలవ్వాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా వారు ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పమ్మి అనిత మాట్లాడుతూ "స్వాతంత్ర్యం అనంతరం దశాబ్దాల పాటు ఉగ్రవాదం ముసుగులో పాలిత జమ్మూ కాశ్మీర్, ఇప్పుడు ఎన్నికల ద్వారా ప్రజాస్వామ్యబద్ధంగా పునరుద్ధరించబడింది. పిల్లలు పాఠశాలలకు వెళ్లే శాంతియుత వాతావరణం ఏర్పడింది. అలాంటి సమయంలో మళ్లీ పాకిస్తాన్ ఉగ్ర మూకలు తలెత్తడం ఎంతో బాధాకరం," అన్నారు. ఆమె దుఃఖిస్తూ, "మన దేశం వారి ఆకలిని తీర్చింది, జలాలు మిత్రత్వంగా పంచింది. అయినా వారి వక్రబుద్ధి మారలేదు. నిరపరాధులను టార్గెట్ చేయడం అనేది పాకిస్తాన్ ఉగ్రవాద ఉన్మాదానికి పరాకాష్ట" అని పేర్కొన్నారు. "బట్టలు ఊడదీసి హిందువులను హతమార్చిన ఘటన మానవతకి తీవ్ర అవమానం. దేశ ప్రజల బాధలు తీరే వరకు ఈ ఉద్యమం కొనసాగుతుంది," అని పమ్మి అనిత హెచ్చరించారు. డాక్టర్ నీరుకొండ ఉషారాణి, సుష్మా షాలిని, శ్రీరామనేని నాగమణి, జాలాది స్వరూప, సుందర స్వర్ణ, ధనలక్ష్మి, సుజాత, స్వప్న, షాహిన్ సుందరి, మాధవి అమరవీరులకు నివాళులర్పించారు.



# అర్ధరాత్రి అక్రమంగా పశువుల రవాణా

## అడ్డుకున్న వారిపై కత్తులు, కర్రలతో దాడి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మహా:** బూర్గంపాడు మండలం బంజర గ్రామపంచాయతీ పరిధిలోని జింకల గూడెం గ్రామం నుండి అర్ధరాత్రి అక్రమంగా సుమారు వంద పశువులను కబేళాలకు తరలిస్తున్నట్లు సమాచారం అందుకున్న బిజెపి పార్టీకి చెందిన మండల అధ్యక్షుడు సాయి శ్రీను మరో ఇద్దరు వ్యక్తులు అక్కడకు చేరు కోగా గోవులను తరలించేందుకు ఏర్పాటు చేసిన వ్యక్తులు వారిపై కత్తులు,రాళ్లు, కర్రలతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ఈ దాడిలో అతని ఎడమ చేయి జరిగింది. మరో ఇద్దరికి గాయాలు కాగా వీరు పాల్వంచలోని ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. గతంలోనూ జింకలగూడెం గ్రామానికి చెందిన గోవులు వ్యాపారం చేస్తూ కబేళాలకు తరలిస్తున్నట్లు ఇద్దరు వ్యక్తులపై కత్తులతో దాడి చేసి చేతి వేలు కూడా కోల్పోయిన ఘటనలు ఉన్నాయి . సమాచారం అందుకున్న బూర్గంపాడు పోలీసులు కేసు విచారణ చేస్తున్నారు.

